అప్పుడు 1831 జనవరినెల 6వ తేదీన ఇంగ్లీషు కంపెనీసైనికదళము ఢిల్లీదర్వాజాకు ఉత్తరమున కుతుబ్‌షాహిసుల్తానుల గోరీల దగ్గర దండువిడిసిరి. గోలకొండ కోటలోపల రాజకుమారుడు తన సైన్యముతో నుండెను. కోటవెలుపల ప్రాకారములో నిజాముగారి సైన్యములుండెను. వీరుకూడా ఇంగ్లీషువారి సైనికదళమును శత్రుసైన్యముగనే పరిగ ణించి వారిని లోపలకు రానివ్వలేదు. కోట గోడలమీద ఫిరంగులను బారుచేసియుంచి మందుకూర్చినచో గుండ్లు ప్రేల్చెదమని బెదరించుచుండగా వానిని పెట్టియుంచిరి. ఇంగ్లీషుసైనిక కెప్టెను మెడోసుటెయిలరు ఒకదినమున [illegible] కందకము ప్రక్కకు [illegible] సైనికులాయనను వెనుకకుపొమ్మని [illegible] హెచ్చరికచేసిరి. టెయిలరు ఆ కందకమును చూడగా నది చాలా వెడల్పు కలిగియుండెను. అతడు అక్కడి నిజాముగారి సైనికులతో నటో లోకాభిరామాయణము [illegible] మంచిచేసుకొని [illegible] వెనుకకువచ్చి వేసెను.

[illegible]
[illegible]
[illegible]
[illegible] కంపెనీల సైనికులు, [illegible]
[illegible] ఫిరంగులతో [illegible]
[illegible] రాజ
కుమారుని [illegible]
[illegible] నిజాముగారి [illegible]
ఖజానా కట్టలలోనికి [illegible] అందులోని [illegible]
[illegible] అక్కడికి [illegible]
[illegible] ఇది [illegible]
[illegible] ఈ [illegible]
కెప్టెన్ టెయిలరుగారు [illegible]
[illegible]
లేదు. ఈ [illegible] రాజకుమారుడు
[illegible] అరబ్బీసైనికులు ప్రాగించు ఒక
[illegible]
[illegible] ధ్వనించుచుండగా [illegible]
[illegible]
[illegible] టెయిలరుగారు [illegible] సైని
కులను అప్రమత్తులై యుండుమని [illegible]
అయిదు దినము ఉదయమున రాజకుమారుని
దగ్గరనుండి ఒకరం [illegible]
[illegible] దగ్గర
[illegible] తాను [illegible] అయిదువేలమంది
అరబ్బులను పంపించి [illegible]
టెయిలరుగారి సైనికులకు [illegible]
వచ్చునని యొక ఉద్యోగి వచ్చి చెప్పెను. ఆ
వార్త విని టెయిలరుగారు సంతోషించిరి.
ఆయన క్రింది సైనికులు ఆయన గౌరవార్థ
ముగా "బోలో మహాదేవ బబాకీజేయ్" అని
ఆకాశము చిల్లులుపడునట్లు అరచిరి. అతడు
తన క్రిందిసైనికుల [illegible]
యుండి [illegible] గొప్ప [illegible]
నుండెను. అతనికి మొదట నిది అర్థము
కాలేదు. అయితే ఆయన దళములోని ఫిరంగు
లను జాగ్రత్తగా కనిపెట్టియుండుటకు
నియోగింపబడిన టెయిలరుగారి [illegible]
జయఘోష ఆయన గౌరవార్థము [illegible]
నని అతనికి చెప్పి [illegible]
శాశ్వతముగా నిలచునని, [illegible]
అనచెప్పి,దాని నిదర్శనముగా నతడు సైనికుల
పంక్తుల [illegible] "బోలో మహాదేవ బబాకీజేయ్"
అని హెచ్చరించగా వారు [illegible]
జయ జయ ధ్వానములుచేసిరి. (సశేషం)

8

[illegible] చరిత్రలో వెలుగుచూడని కొన్ని ఘట్టాలు-6

ముబారిజ్ ఉద్దౌలా

వాహబీ కుట్ర

~~పరిపాలన~~

([illegible] ఆదివారం సంచిక తరువాయి)

[illegible] ఎవియ్యై పోయినందున సైన్యమెల్ల [illegible] బొలారమునకు పోవదలచెను. కాని నిజాముగారు ఆరుకంపెనీలవారిని కోటలోనే యుంచవలసినదని కోరగా, ఆంగ్ల సేనాధిపతి [illegible]పై నికదళములో కొంతభాగము నక్కడ [illegible] దానికి టెయిలరుగారినే అధిపతిగా నియమించెను. రాజకుమారుడు మరల ఆయుధపాణులను కోటలోపల చేర్చకుండా చూచుటకును, రెసిడెంటుగారికిని రాజకుమారునికి జరుగు ఉత్తర ప్రత్యుత్తరములు పరిశీలించుటకును పారశీభాష తెలిసిన టెయిలరుగారు నియమింపబడిరి. ఇదివరకే రాజకుమారుడు నిజాముగారికిని, ఆయన మంత్రిగారికిని, రెసిడెంటుగారికిని వ్రాయుజాబులలో చాలా అగౌరవముగా వ్రాయుచుండిరి. అందువలన ఆయనవ్రాయు జాబులను విప్పి చూడవలసిన దనియు అవి పూర్వపు ధోరణిలోనే యున్నచో వానిని పంపవలదనియు వీలైనచో నీ యన్నదమ్ముల మధ్య గల వివాదములను సర్దుబాటు చేయుటకు ప్రయత్నించ వలసినదనియు రెసిడెంటుగారు టెయిలరుగారికి చెప్పిరి. అంతట టెయిలర్ గారు అక్కడ కొన్నాళ్ళు ఆపనిని చూడ సాగిరి. కొన్ని దినముల వరకును ఆ రాజకుమారుడు వీరిని గమనింపక ఉపేక్షించెను. టెయిలరుగారు చిన్న పడవ నొకదానిని తెప్పించి కటగోడలను అంటియున్న తటాకములో పడవ షికారు చేయుట ప్రారంభించిరి. రాజకుమారు డొక టెలిస్కోపుతో వీరిని చూచుట మొదలిడెను. ఈ సంగతి టెయిలరుగారు గ్రహించిరి. తుదకు రాజకుమారుని మున్షీగా రొక దినమున టెయిలరుగారికి కనుచూపు మేరలో వచ్చి నిలిచిరి. అంతట పడవలోనికి రండని టెయిలరుగారాయనను ఆహ్వానించిరి. అంతట ప్రతిదినము [illegible]యమును, మధ్యాహ్నమును మంచి వంటకములు బహుమతిగా వచ్చుట ప్రారంభమయ్యెను. కొంత స్నేహభావము కుదిరెనని టెయిలరుగారు రెసిడెంటుగారికి తెలిపిరి. అటు పిమ్మట రాజకుమారుని లేఖలు రెసిడెంటుగారి పేరిట నొకటి, నిజాముగారి పేరిట నింకొకటి వచ్చెను. అందులోని భాష చాలా తీవ్రముగా నుండెను. వానిని టెయిలరుగారు త్రిప్పివేసిరి. పదునైదు దినముల వరకు నిట్టి లేఖలే వచ్చుటయు, టెయిలరుగారు వానిని త్రిప్పివేయుటయు జరిగెను. చేపను వలలో వేసితినని రెసిడెంటుగారు టెయిలరుగారితో చలోక్తిగా [illegible] "అతడింకను బెట్టు వదలలేదు. నేనిప్పుడే [illegible]క్యము కలిగించుకొనను" అనిరి. తరువాత కొన్ని దినములకు రాజకుమారుడు మౌనము [illegible]. కాని ఇది ఎంతకాలమో నిలువ లేదు. [illegible] దినము సాయంకాలము మున్షీ గారు కొన్ని మంచి పిండివంటలను టెయిలరు గారి కొరకును, మంచి భోజనము ను ఆయన [illegible] కందరకును తెచ్చియిచ్చి "రాజకుమారుని అత్మ గౌరవము మీ హస్తముల [illegible]. అందరికిని అంగీకారముగా [illegible] నొక లేఖ తయారు

ముందుగా నింగ్లీషులో నొక చిత్తును తయారుచేసి దానిని వ్రాసి రాజకుమారునికి పంపిరి. అంతట నా మరుసటి దినము మధ్యాహ్నము ఆ లేఖను రాజకుమారుని సంతకముతో మున్షీ గారు తెచ్చిరి. వీరుభయులును పడవలో షికారు చేయుచుండగా రాజకుమారు డొక తెల్లని జండాను ఆడించుచు సౌంజ్ఞ చేయసాగెను. టెయిలరుగారు తన చిన్న యోడ 'జోరా' లో నుండి చిన్న మూతి ఫిరంగులనుండి పండ్రెండు గుండ్లను ఆకాశములోనికి ప్రేల్చి రాజకుమారునికి జోహారులొనర్చిరి. ఆ మరునా డాలేఖలను టెయిలరుగారు రెసిడెంటుగారి దగ్గరకు తీసికొనివెళ్ళిరి. అందులో నిజాముగారి పేర వ్రాయబడిన లేఖను వెంటనే నిజాముగారికి పంపివేసిరి. ఈ లేఖ బాగుగనే యున్నదని నిజాముగారు సెలవిచ్చిరి. తమ తల్లిగారిని గోలకొండకు పంపి తన తమ్మునికి కొన్ని వాగ్దానములను గావించి అతనిని హైదరాబాదుకు రప్పించుటకు తగిన ఏర్పాటు చేయవలసినదని నిజాముగారుత్తరువు చేసిరి. టెయిలరుగారు గోలకొండకు తిరిగి వెళ్ళునప్పటికే నిజాముగారి తల్లిగారైన బీగం సాహిబాగారు అక్కడకు వచ్చియుండిరి. తాను తన కుమారుడును ఒకరి నొకరు కౌగలించుకొని యేడ్చితిమని ఇరువురు స్త్రీ పరిచారికల ద్వారా ఆమె టెయిలరుగారికి కబురంపిరి. ఒకటి రెండు దినములలో తగిన గౌరవముతో ముబారిజుద్దౌలాగారిని హైదరాబాదుకు ఊరేగింపుతో తీసుకొని వెళ్ళిరి. తమ కుటుంబమున కింత గొప్ప సేవను చేసినందులకు నిజాముగారు టెయిలరుగారికి వందనములు చేసిరి. అన్నదమ్ములు సఖ్యత పడిరి. అటుతరువాత కొంతకాలమునకు టెయిలరుగారికి పెండ్లి నిశ్చయమైనట్లు ముబారిజుద్దౌలాగారు విని తమ కార్యదర్శిని టెయిలరుగారి యొద్ద పంపి పారశీ భాషలో నొక అభినందన పత్రమును వెండి ఫళ్ళేరములోనుంచి దానిపైన బంగారు జరీబుటేదారి పని చేసిన పట్టు వస్త్రమును కప్పి ఆ పత్రికకు జతపరచిన జాబితాలో చెప్పబడిన బహుమతులను తమకు టెయిలరుగారు చేసిన సేవకు బహుమానముగా పంపుచున్నామనియు, వానిని స్వీకరించ వలసినదనియు కోరిరి. [illegible]ములో విలువగల శాలువులు, అమూల్యములైన హారములు, శిరోభూషణములు, వజ్రములు—మొదలైన రత్నములు తాపిన తోడాలు, రత్నములు తాపిన బంగారు ఒడ్డాణము, ఏడు వరుసల మంచి ముత్యాల హారము, నింకొక వజ్రము తాపిన పతకము ఇరువది వేల రూపాయలు విలువగల బహుమతు లుండెను. అయితే టెయిలరుగారు సైనికోద్యోగి యైనందున ఆ యుద్యోగ నిబంధనల ప్రకారము అట్టి బహుమానములను స్వీకరింప వీలులేనందున రాజకుమారుడు చూపిన యనుగ్రహ

శ్రీ దిగవల్లి

వెంకట శివరావు

వాహబీ కుట్ర

వాహబీ లనువారు తీవ్ర మతావేశపరులగు మహమ్మదీయులు. వీరు హిందువులనే గాక పందిమాంసము తిను ఆంగ్లేయులను కూడా కాఫరులని ద్వేషించుచుండిరి.

ఇంగ్లీషువారు హిందూదేశములోని మహమ్మదీయ సామ్రాజ్యమును నాశనము చేసి రాజ్యాక్రమణ చేయుటయే గాక ప్రక్కనున్న మహమ్మదీయరాజ్యమగు ఆఫ్గనిస్థానము యొక్క రాజకీయములందు జోక్యము కలిగించుకొని దోస్తు మహమ్మదుకు బదులుగా షాషుజాను సింహాసన మెక్కించుటకు కుట్ర చేసిరి. 1938 అక్టోబరు 1 వ తేదీన సిమ్లాలో నీ విషయమై ఒక ప్రకటన చేసిరి. ఆఫ్గనిస్థానములో తీవ్రముగా యుద్ధము జరుగుచుండెను. ఇంగ్లీషువారు పంపిన దేశీయసైన్యములు చాలా బాధ లనుభవించి నాశనమయ్యెను.

ఈ సమయమున నీ ఇంగ్లీషువారిని మన దేశమునుండి వెళ్ళగొట్టవలెనని వాహబీలు గొప్ప కుట్ర సాగించిరి. వాహబీ ఫకీరులును దక్షిణ హిందూదేశమున హైదరాబాదునకును, మద్రాసుకు దక్షిణముగల దూరప్రాంతములకును కూడా పంపి ఇంగ్లీషువారిపైన మత యుద్ధము (జిహాద్) చేయుడని మహమ్మదీయులను ప్రోత్సహించిరి. ఆ యుద్ధము కొరకు సర్వసన్నాహములును జరిగెను. కర్నూలు నవాబైన గులాం రసూలుఖాను వాహబీల కుట్రకు లోనై తన కోటలో జనానామందిరముల క్రింద నేలకొట్లను నిర్మించి అందులో గొప్ప ఆయుధాగారమును స్థాపించి మారణాయుధములను, ఫిరంగిబండ్లు, గొట్టములు ఇనుపగుండ్లు తయారు చేయించెను. హైదరాబాదు నిజాంగారి సోదరుడైన ముబారిజ్ ఉద్దౌలాగారును, ఆయన అనుచరులును యీ కుట్రలో చేరిరి. హైదరాబాదులోని ఇంగ్లీషు సైన్యమునకు చెందిన దేశీయ సిపాయిలను తిరుగుబాటులో చేర్చుటకై వారు కృషిచేసి సిపాయిలలో కొందరి మనస్సులు విరచిరి. అప్పుడు చిత్ర చిత్రములైన రహస్య పద్ధతులతో రాజద్రోహ ప్రచారము జరుగుచుండెను. హైదరాబాదులో వాహబీల కుట్ర సంగతి 1839 లో అకస్మికముగా బయల్పడెను. ఒక పేదరాలికి ప్రాణమువిూదికి రాగా ఆమె యొక రక్షరేకును మూసీనదిలో పడవేయుమని ఒకరి కిచ్చెను. అందులో నీ కుట్రకు సంబంధించిన ఉత్తరము బయల్పడెను. అంతట ఇంగ్లీషువారు విచారించగా నీ కుట్రయొక్క ఆనుపానులు తెలిసెను.

ముబారిజ్ ఉద్దౌలాగారిని, ఆయన అనుచరులను నలుబదిమందిని పట్టుకొనిరి. ఆయనను గోలకొండ కోటలో ఖైదుచేసిరి. ఆయన అనుచరులను కొందరి నురిదీసిరి. ముబారిజ్ ఉద్దౌలాగారు 1854 లో చరమ నిర్బంధములోనుండి మరణించిరి.

కర్నూలు నవాబగు గులాం రసూలుఖానుగారి కోటను తనిఖీచేయగా రహస్యాయుధాగారము బయల్పడెను. అంతట ఆయనను పట్టుకొని పదచ్యుతిని చేసి తిరుచినాపల్లిలో ఖైదుచేసిరి. అతడక్కడ ఇంగ్లీషువారిమెప్పుకై క్రైస్తవ దేవాలయములో ప్రార్థనలకు హాజరగుట ప్రారంభించెను. అప్పు డొక వహాబీ ఫకీ రతనిని వధించెను.

చూడుడు. కందనూరు నవాబు రాజరికము.

కథలు గాథలు. 1 వ భాగము. శ్రీ దిగవల్లి వేంకట శివరావు.

South Indian Sketches. S. Tucker (1842).

షోరాపూరు సంస్థానము:

[illegible]పోవునప్పుడు తన రెండవ భార్యకుమారుడైన యీ క్రిష్ణప్ప నాయకుడే తన తరువాత రాజ్యమేలవలెనని శాసించెను. పెద్దభార్య కుమారుడైన పాపప్ప నాయకు డిది అన్యాయమని, రాజ్యము తనకే రావలెనని దివాను పేష్కారు చందులాల్ గారితో మొరపెట్టుకొనెను. తన తండ్రి పట్టాభిషేకము జరిగినప్పుడు రెండవ భార్యనే తన కుడిప్రక్క కూర్చుండబెట్టుకొనెనని, అందువల్ల ఆమెనే పట్టమహిషిగా పరిగణించినాడని, తననే యువరాజుగా పరిగణించినాడని తనకే రాజ్యము రావలెనని క్రిష్ణప్ప నాయకు డనెను. ఈ తగవు పరిష్కారము చేయుటలో క్రిష్ణప్ప నాయకుడు హైదరాబాదు నిజాముగారికి పదునైదు లక్షల రూపాయలు చెల్లించు పద్ధతిని చందూలాల్ గారతనినే రాజుగా నంగీకరించిరి. ఈ సొమ్ము వాయిదాల ప్రకారము చెల్లించవలసి యుండెను. ఆ బాకీ తీరకుండగనే క్రిష్ణప్ప నాయకుడు మరణించెను. అతని మైనరు కుమారుడైన వేంకటప్ప నాయకు డేడేండ్ల పిల్లవాడు. అతని తల్లి ఈశ్వరమ్మ తన కుమారుని పక్షమున రాజ్యాధికారము వహించెను. కొందరు బేడరు నాయకులకామెపై నిష్టములేదు. అందువల్ల వారు క్రిష్ణప్ప నాయకుని సోదరుడైన పెద్ది నాయకుడు సంరక్షకుడుగా నుండి రాజ్యము పాలింపవలెనని పట్టుపట్టిరి. నిజాముసర్కారు వారును ఇంగ్లీషు గవర్నరు జనరలుగారును దీని కంగీకరించిరి. అయితే కొందరు బేడరు నాయకులు పెద్ది నాయకునికి వ్యతిరేకులై ఈశ్వరమ్మ పక్ష మవలంబించిరి. సంస్థానమున [illegible] తగవులతో అల్లకల్లోలముగా నుండెను. ఈ తగవులను పరిష్కరించి సంస్థానమును పరిపాలించుటకు మెడోస్ టెయిలర్ అను ఇంగ్లీషు దొరను 1841 లో చందూలాల్ గారి కోరికపైన రెసిడెంటుగారు షోరాపూరునకు మేనేజరుగా పంపించిరి. అతడు వెంకటప్ప నాయకుని మైనారిటి తీరువరకును సంస్థాన వ్యవహారములను చక్కబెట్టి రాజ్యము నతనికి నప్పగించెను.

టెయిలరు తన జీవిత చరిత్రలో ఈ సంస్థానమును గురించి, ఈశ్వరమ్మగారి విగూర్చి, వెంకటప్పనాయకుని గూర్చి చాలా విశేషములు వ్రాసియున్నాడు.

[illegible] ఇటువంటి కోటలోనే [illegible] కోరగా, [illegible] [illegible] లో కొంతభాగము వక్కడ [illegible] దానికే టెయిలరుగారినే అధిపతిగా [illegible]. రాజకుమారుడు వారల [illegible] కోటలోపల చేర్చకుండా [illegible], రెసిడెంటుగారికిని రాజకుమారునికి జరుగు ఉత్తరప్రత్యుత్తరములు పరిశీలించుటకును పారశీభాష తెలిసిన టెయిలరుగారు నియమింపబడిరి. ఇదివరకే రాజకుమారుడు నిజాముగారికిని, ఆయన మంత్రిగారికిని, రెసిడెంటుగారికిని వ్రాయుజాబులలో చాలా అగౌరవముగా వ్రాయుచుండిరి. అందువలన ఆయన వ్రాయు జాబులన్నియు విప్పి చూడవలసిన దనియు అవి పూర్వపు రీతిలోనే యున్నచో వానిని పంపవలదనియు నీలైనచో నీ యన్నదమ్ముల మధ్య గల వివాదములను సర్దుబాటు చేయుటకు ప్రయత్నించవలసినదనియు రెసిడెంటుగారు టెయిలరుగారికి చెప్పిరి. అంతట టెయిలర్ గారు అక్కడ కొన్నాళ్ళు ఆపనిని చూడ సాగిరి. కొన్ని దినముల వరకును ఆ రాజకుమారుడు వీరిని గమనింపక ఉపేక్షించెను. టెయిలరుగారు చిన్న పడవ నొకదానిని తెప్పించి కటగోడలను అంటియున్న తటాకములో పడవ షికారు చేయుట ప్రారంభించిరి. రాజకుమారు డొక టెలిస్కోపులో వీరిని చూచుట మొదలిడెను. ఈ సంగతి టెయిలరుగారు గ్రహించిరి. తుదకు రాజకుమారుని మున్షీగా రొక దినమున టెయిలరుగారికి కనుచూపు మేరలో వచ్చి నిలిచిరి. అంతట పడవలోనికి రండని టెయిలరుగారాయనను ఆహ్వానించిరి. అంతట ప్రతిదినము ఉదయమును, మధ్యాహ్నమును మంచి వంటకములు బహుమతిగా వచ్చుట ప్రారంభమయ్యెను. కొంత స్నేహభావము కుదిరెనని టెయిలరుగారు రెసిడెంటుగారికి తెలిపిరి. అటు పిమ్మట రాజకుమారుని లేఖలు రెసిడెంటుగారి పేరిట నొకటి, నిజాముగారి పేరిట నింకొకటి వచ్చెను. అందులోని భాష చాలా తీవ్రముగా నుండెను. వానిని టెయిలరుగారు త్రిప్పివేసిరి. పదునైదు దినముల వరకు నిట్టి లేఖలే వచ్చుటయు, టెయిలరుగారు వానిని త్రిప్పివేయుటయు జరిగెను. చేపను వలలో వేసితిరని రెసిడెంటుగారు టెయిలరుగారితో చలోక్తిగా పలికి "అతడింకను బెట్టు వదలలేదు. నేనిప్పుడే జోక్యము కలిగించుకొనను" అనిరి. తరువాత కొన్ని దినములకు రాజకుమారుడు మౌనము వహించెను. కాని ఇది ఎంతకాలమో నిలువలేదు. ఒక దినము సాయంకాలము మున్షీగారు కొన్ని మంచి పిండివంటలను టెయిలరుగారి కొరకును, మంచి భోజనము ను ఆయన సైనికుల కందరకును తెచ్చియిచ్చి "రాజకుమారుని ఆత్మ గౌరవము మీ హస్తముల యందున్నది. అందరికిని అంగీకారముగా నుండులాగున మీరొక లేఖను తయారు చేయుడు" అని మున్షీగారు రాజకుమారుని మాటగా చెప్పిరి. టెయిలరుగా రొక జాబు యొక్క చిత్తు ప్రతిని తయారుచేసిరి. దానిని రాజకుమారుడు చూచి ఆగ్రహించి నా పరువును మీరింత అలుసుగా నెంచితిరని టెయిలరుగారిని దూషించిరి. ఆ లేఖ యొక్క మతలబులోని భాష విషయమై వారము దినములు పెనగులాట జరిగెను. ఎట్టకేలకు టెయిలరుగారి కిష్టము వచ్చినట్లు వ్రాసి తీసికొని రమ్మని రాజకుమారుడు మున్షీగారికి చెప్పిపంపిరి. టెయిలరుగారు

[illegible] కములో మున్షీగారు తెచ్చిరి. [illegible] పడవలో షికారు చేయుచుండగా రాజకుమారు డొక తెల్లని జండాను ఆడించుచు సౌంజ్ఞ చేయుసాగెను. టెయిలరుగారు తన చిన్న యోడ 'జోరా' లో నుండి చిన్న మూతి ఫిరంగులనుండి పండ్రెండు గుండ్లను ఆకాశములోనికి ప్రేల్చి రాజకుమారునికి జోహారు లొనర్చిరి. ఆ మరునాడా లేఖలను టెయిలరుగారు రెసిడెంటుగారి దగ్గరకు తీసికొనివెళ్ళిరి. అందులో నిజాముగారి పేర వ్రాయబడిన లేఖను వెంటనే నిజాముగారికి పంపివేసిరి. ఈ లేఖ బాగుగనె యున్నదని నిజాముగారు సెలవిచ్చిరి. తమ తల్లిగారిని గోలకొండకు పంపి తన తమ్మునికి కొన్ని వాగ్దానములను గావించి అతనిని హైదరాబాదుకు రప్పించుటకు తగిన ఏర్పాటు చేయవలసినదని నిజాముగారుత్తరువు చేసిరి. టెయిలరుగారు గోలకొండకు తిరిగి వెళ్ళునప్పటికే నిజాముగారి తల్లిగారైన బీగం సాహెబాగారు అక్కడకు వచ్చియుండిరి. తాను తన కుమారుడును ఒకరి నొకరు కౌగలించుకొని యేడ్చితిమని ఇరువురు స్త్రీ పరిచారికల ద్వారా ఆమె టెయిలరుగారికి కబురంపిరి. ఒకటి రెండు దినములలో తగిన గౌరవముతో ముబారిజుద్దౌలాగారిని హైదరాబాదుకు ఊరేగింపుతో తీసుకొని వెళ్ళిరి. తమ కుటుంబమున కింత గొప్ప సేవను చేసినందులకు నిజాముగారు టెయిలరుగారికి వందనములు చేసిరి. అన్నదమ్ములు సఖ్యత పడిరి. అటుతరువాత కొంతకాలమునకు టెయిలరుగారికి పెండ్లి నిశ్చయమైనట్లు ముబారిజుద్దౌలాగారు విని తమ కార్యదర్శిని టెయిలరుగారి యొద్ద పంపి పారశీ భాషలో నొక అభినందన పత్రమును వెండి పళ్ళెరములోనుంచి దానిపైన బంగారు జరీబుటేదారి పని చేసిన పట్టు వస్త్రమును కప్పి ఆ పత్రికకు జతపరచిన జాబితాలో చెప్పబడిన బహుమతులను తమకు టెయిలరుగారు చేసిన సేవకు బహుమానముగా పంపుచున్నామనియు, వానిని స్వీకరించ వలసినదనియు కోరిరి. [illegible]నులో విలువగల శాలువులు, అమూల్యములైన హారములు, శిరోభూషణములు, వజ్రములు— మొదలైన రత్నములు తాపిన తోడాలు, రత్నములు తాపిన బంగారు ఒడ్డాణము, ఏడు వరుసల మంచి ముత్యాల హారము, నింకొక వజ్రము తాపిన పతకము ఇరువది వేల రూపాయలు విలువగల బహుమతు లుండెను. అయితే టెయిలరుగారు సైనికోద్యోగి యైనందున ఆ యుద్యోగ నిబంధనల ప్రకారము అట్టి బహుమానములను స్వీకరింప వీలులేనందున రాజకుమారుడు చూపిన యనుగ్రహ

శ్రీ దిగవల్లి వెంకట శివరావు

మునకు టెయిలరుగారు కృతజ్ఞతాసూచకమైన వందనము లర్పించి బహుమతులు వలదనిరి.

Story of My Life. Meadow's Taylor. P.p. 71-76.

చేసిరి. [illegible] యుద్ధము జరుగుచుండెను. ఇంగ్లీషువారు పంపిన దేశీయసైన్యములు చాలా బాధ లనుభవించి నాశనమయ్యెను.

ఈ సమయమున నీ ఇంగ్లీషువారిని మన దేశమునుండి వెళ్లగొట్టవలెనని వాహబీలు గొప్ప కుట్ర సాగించిరి. వాహబీ ఫకీరులును దక్షిణ హిందూదేశమున హైదరాబాదునకును, మద్రాసుకు దక్షిణముగల దూరప్రాంతములకును కూడా పంపి ఇంగ్లీషువారిపైన మత యుద్ధము (జిహాద్) చేయుడని మహమ్మదీయులను ప్రోత్సహించిరి. ఆ యుద్ధము కొరకు సర్వసన్నాహములును జరిగెను. కర్నూలు నవాబైన గులాం రసూలుఖాను వాహబీల కుట్రకు లోనై తన కోటలో జనానామందిరముల క్రింద నేలకొట్లను నిర్మించి అందులో గొప్ప ఆయుధాగారమును స్థాపించి నానాయుధములను, ఫిరంగిబండ్లు, గొట్టములు ఇనుపగుండ్లు తయారు చేయించెను. హైదరాబాదు నిజాంగారి సోదరుడైన మొబారిజ్ ఉద్దౌలాగారును, ఆయన అనుచరులును యీ కుట్రలో చేరిరి. హైదరాబాదులోని ఇంగ్లీషు సైన్యమునకు చెందిన దేశీయ సిపాయిలను తిరుగుబాటులో చేర్చుటకై వారు కృషిచేసి సిపాయిలలో కొందరి మనస్సులు విరచిరి. అప్పుడు చిత్ర చిత్రములైన రహస్య పద్ధతులతో రాజద్రోహ ప్రచారము జరుగుచుండెను. హైదరాబాదులో వాహబీల కుట్ర సంగతి 1839 లో ఆకస్మికముగా బయల్పడెను. ఒక పేదరాలికి ప్రాణమువిూదికి రాగా ఆమె యొక రక్షరేకును మూసీనదిలో పడవేయుమని ఒకరి కిచ్చెను. అందులో నీ కుట్రకు సంబంధించిన ఉత్తరము బయల్పడెను. అంతట ఇంగ్లీషువారు విచారించగా నీ కుట్రయొక్క ఆనుపానులు తెలిసెను. మొబారిజ్ ఉద్దౌలాగారిని, ఆయన అనుచరులను నలుబదిమందిని పట్టుకొనిరి. ఆయనను గోలకొండ కోటలో ఖైదుచేసిరి. ఆయన అనుచరులను కొందరి నురిదీసిరి. మొబారిజ్ ఉద్దౌలాగారు 1854 లో చెరను నిర్బంధములోనుండి మరణించిరి.

కర్నూలు నవాబగు గులాం రసూలుఖానుగారి కోటను తనిఖీచేయుగా రహస్యాయుధాగారము బయల్పడెను. అంతట ఆయనను పట్టుకొని పదచ్యుతిని చేసి తిరుచినాపల్లిలో ఖైదుచేసిరి. అతడక్కడ ఇంగ్లీషువారిమెప్పుకై క్రైస్తవ దేవాలయములో ప్రార్థనలకు హాజరగుట ప్రారంభించెను. అప్పు డొక వహాబీ ఫకీ రతనిని వధించెను.

చూడుడు. కందనూరు నవాబు రాజరికము.

కథలు గాథలు. 1 వ భాగము. శ్రీ దిగవల్లి వేంకట శివరావు.

South Indian Sketches. S. Tucker (1842).

షోరాపూరు సంస్థానము :

హైదరాబాదు నవాబుగారికి కప్పము చెల్లించు సామంత రాజ్యములలో నేటి రాయచూరుజిల్లాలోని షోరాపూర్ సంస్థానమొకటి. దానిని బోయజాతి బేడరు నాయకులు పాలించుచుండిరి. వీరు తెలుగువారు. ఈ సంస్థానమునేలు క్రిష్ణప్ప నాయకుని తండ్రి

[illegible] చందూలాల్‌గారికి [illegible] రించిరి. ఈ సొమ్ము [illegible] చెల్లించవలసి యుండెను. ఆ బాకీ తీరకుండగనే క్రిష్ణప్ప నాయకుడు మరణించెను. అతని మైనరు కుమారుడైన వేంకటప్ప నాయకు డేడేండ్ల పిల్లవాడు. అతని తల్లి ఈశ్వరమ్మ తన కుమారుని పక్షమున రాజ్యాధికారము వహించెను. కొందరు బేడరు నాయకుల కామెపై విశ్వాసములేదు. అందువల్ల వారు క్రిష్ణప్ప నాయకుని సోదరుడైన పెద్ది నాయకుడు సంరక్షకుడుగా నుండి రాజ్యము పాలింపవలెనని పట్టుపట్టిరి. నిజాముసర్కారు వారును ఇంగ్లీషు గవర్నరు జనరలుగారును దీని కంగీకరించిరి. అయితే కొందరు బేడరు నాయకులు పెద్ది నాయకునికి వ్యతిరేకులై ఈశ్వరమ్మ పక్ష మవలంబించిరి. సంస్థానమున నూరా తగవులతో అల్లకల్లోలముగా నుండెను. ఈ తగవులను పరిష్కరించి సంస్థానమును పరిపాలించుటకు మెడోస్ టెయిలర్ అను ఇంగ్లీషు దొరను 1841 లో చందూలాల్ గారి కోరికపైన రెసిడెంటుగారు షోరాపూరునకు మేనేజరుగా పంపించిరి. అతడు వెంకటప్ప నాయకుని మైనారిటి తీరువరకును సంస్థాన వ్యవహారములను చక్కబెట్టి రాజ్యము నతనికి నప్పగించెను.

టెయిలరు తన జీవిత చరిత్రలో ఈ సంస్థానమును గురించి, ఈశ్వరమ్మగారినిగూర్చి, వెంకటప్పనాయకుని గూర్చి చాలా విశేషములు వ్రాసియున్నాడు.

10. 11. 68

...చరిత్రలో వెలుగుచూడని కొన్ని ఘట్టాలు-7

10 11 1968

హైదరాబాద్ సంస్థానములో అల్లకల్లోల పరిస్థితులు

శ్రీ దిగవల్లి వెంకట శివరావు

క్రీ. శ. 1769–1793 సంవత్సరములో తెలంగాణమునందు ఘోరమైన కరవులు వచ్చెను. హైదరాబాదు నగరములోనే తొమ్మిది వేలమంది చచ్చిరి. ఇండ్లలో చచ్చిన వారి మాట లెక్కలేదు. రాయచూరు జిల్లాలో రెండువేలమంది పాలెవాండ్రలో ఆరుగురు మాత్రము కరవు అనంతరము జీవించి యున్నట్లు తెలిసినది. దేశమంతయు పుర్రెలతో నిండియుండినందువలన దీనికి పుర్రెల కరవని పేరువచ్చినది. 1804 లో మరల కరవు వచ్చెను. అదివరకు రూపాయకు ఆరుశేర్లు అమ్ముచుండిన రాగులు రెండున్నర శేర్లు అమ్ముచుండిరి. కొందరు మనుష్యులనే చంపి తినిరని "బిల్‌గ్రామీ" గారు వ్రాసి వారు. మరల 1831 లో వచ్చిన క్షామమున పిడికెడు గింజలకు పిల్లల నమ్ముకొనసాగిరి. జొన్నలు రూపాయకు 3, 4 శేర్లు అమ్మిరి. జనులు ఆకులు అలములు తిని జబ్బుపడి చావసాగిరి. 1854 లో వచ్చిన కరవులో వీధులు పీనుగులతో నిండెను.

ఈ కరవుల ఫలితముగా ప్రజలు అప్పుల పాలైరి. మార్వాడీలు రైతుల ధాన్యమును కొట్లలో పోసి ధరలు పెంచిరి. అరబ్బులు, రోహిలాలు హైదరాబాదులో రెండువందల ఏబది సంవత్సరముల నుండి కని విని ఎరుగని పద్ధతిని నూటికి నాలుగు వందలు వడ్డీని పుచ్చుకొనుచు బాకీలను తీర్చనివారిని పొడిచి చంపి వసూలు చేయుచుండిరి. అరబ్బులు 'రాజారాంబక్ష్' అను నిజాంగారి మంత్రిగారికి ఋణమిచ్చి అతడు బాకీ తీర్చకపోగా అతనిని బాధింపసాగిరి. అంతట అతడు నిజాముగారి దివాణములో దాగికొనెను. అరబ్బుల దౌర్జన్యము విపరీతముగ నుండెను. బాకీలు తీర్చని వారిని జమాదారుల యిండ్లలో పెట్టి అన్నము నీరు నివ్వక బాధించుచుండిరి. పఠానులును అరబ్బులును జాగీరుదారుల కప్పులిచ్చి 80 లక్షల ఆదాయముగల జాగీరులను తమ వశములో నుంచుకొనిరి. హైదరాబాదులో న్యాయస్థానములలో బాకీలకు డిక్రీలు పొంది అమలు చేయు ఆచారము లేనందున కోమట్లకు, వ్యాపారులకు బాకీలు వసూలు కానప్పుడు వారు 'రోహిలాల' ను అరబ్బులను పంపి వారి చేత దౌర్జన్యముగా బాకీలు వసూలు చేయుచుండిరి. వారు బలవంతముగా సామానుల లాగికొని వచ్చుటగాని, జంబియాలతో పొడిచి వసూలు చేయుటగాని చేయుచుండిరి. రోహిలాలు, అరబ్బులు బాకీలు వసూలు చేయుటకు ఋణగ్రస్తులపైన రాతి బండలుంచి, వాతలుపెట్టి వసూలు చేయుదురు. ఋణగ్రస్తుడు పారిపోకుండ కావలాయుంచి కావలా వారి కూలిని కూడా వసూలు చేయుచుండిరి. జనులు తమ బాకీల కొరకు పిల్లలను కూడా అమ్ముకొనుచుండిరి.

తెలంగాణములో భూములను సుత్తకిచ్చుచుండిరి. సుత్తదారు రైతులవద్ద ధాన్యభాగమును తీసికొని సర్కారుకు రూపాయలు

ప్రతి గ్రామములోను జాగీరుదారులు వ్యాపారులను బాధించి సరుకులపైన సుంకములను లాగుచుండిరి. అందువలన 1800 మొదలు 1855 వరకును హైదరాబాద రాష్ట్రమునందు వ్యాపారము క్షీణించెను హైదరాబాదు ప్రభుత్వము ఆంగ్లేయ సైనిక వ్యయముకొరకును, పరిపాలనా నిర్వహణ కొరకును అప్పులు చేయుచునే యుండెను. దివాన్ పేష్కారు రాజా చందులాల్‌గారు దేశములోని అరబ్బులు, పఠానులు, గోసాయిలు, సైనిక నాయకులు, స్థానికులైన షాహుకారులు మొదలైనవా రందరి దగ్గరను హెచ్చు వడ్డీలకు ఋణములు చేయుచు ప్రభుత్వము సాగించుచుండిరి. క్రమక్రమముగా హైదరాబాదు జిల్లాలపై నవచ్చు రివిన్యూఆదాయమంతయూ తాకట్టుపెట్టి ఋణములు తీసుకొనవలసి వచ్చెను. విజాతీయ సైనికుల మూక నాయకులు అప్పులిచ్చి తమ సైనికులకు ఉద్యోగములు సాధించుచుండిరి. ప్రజల వలన చాల కఠిన పద్ధతులతో పన్నులు వసూలు చేయసాగిరి. సర్కారుకు ముందుగా సొమ్ము చెల్లించి, నజరానా నిచ్చి వివిధ జిల్లాలలో నుద్యోగము చేయుటకు వెళ్ళినవా రందరు హైదరాబాదు నగరములో నుండి తమ గుర్రములపైన బోవునప్పుడు వెనుక నేమి జరుగుచున్నదో అని తమ ముఖములను గుర్రపు తోకల వైపునకే త్రిప్పి — కూర్చుండి పోవుచుండిరని ప్రజలు హాస్యమున కనుచుండిరి. జిల్లాలలో తాలూకాదారులు పోటీలుపడి ఒండొరులతో పోరాడుచుండిరి. ప్రజలను చిత్రహింసలను పెట్టి బాధించి సొమ్ము వసూలు చేయుచుండిరి. పొలములపైన పైరు కూడా బాకీలక్రింద జప్తు చేయబడి కోయుటకు వీలులేనందున పక్షులు తినివేయుట మూలముగాను, దొంగలు దోచుకొనుట మూలముగాను నశించుచుండెను. హైదరాబాదు పరిపాలన చాల అధ్వాన్నముగా నుండెను. న్యాయ పరిపాలన శాఖ, పోలీసు శాఖలందు నీతి లేకపోగా క్రమపద్ధతియైనను లేకుండెను. ప్రభుత్వమువారి సామాన్య దేశీయ సేనలు ఏబదివేలమంది యుండిరి. ఇందు పదునారువేలమంది అరబ్బులును, వారికి పుట్టిన సంకరజాతులవారును ఉండిరి. దేశములో అశాంతి ప్రబలెను. రాజబాటల పైన ఖజానాగాని, విలువగల వస్తువులుగాని పోవుచున్నట్లు పసికట్టినచో వానిని దోపిడి దొంగలు బాహాటముగా దోచుకొని పోవుచుండిరి. అరబ్బులు, రోహిలాలు, సిక్కులు, పఠానులు—మున్నగు విజాతీయుల అతతాయి మూకలు హద్దుపద్దు లేక నగరమునందు చెలరేగి ప్రజలను పలు విధములుగా బాధించుచుండిరి. దేశములో అలన పాలనలు లేవు. ఈ దేశమును తమ వశము చేసుకొన్నట్లైతే తప్ప ఇక్కడ శాంతి భద్రతలను క్రమ పరిపాలనమును స్థాపించుటకు వేరు మార్గము లేదని బ్రిటిషు ప్రభుత్వమునకు [illegible] హైదరాబాదు సంస్థానము [illegible] సొమ్ము [illegible]. బాకీ [illegible]

సైన్యపెండులు, పింఛనులు— మొదలైన బాపత సొమ్ము రావలసి యుండెను. ఈ పరిస్థితుల దుర్భరములై పోగా రాజా చందూలాల్ గారు తమ మంత్రి పదవికి 1843 లో రాజీనామా నిచ్చిరి.

చందులాల్‌గారి తరువాత నిజాముగారు పదేండ్లవరకు తన బంధువులను చాలామందిని ఒకరి తరువాత నొకరిని ప్రధానమంత్రులుగా నియమించిరి. కాని వారందరు అసమర్థులుగా నుండిరి. దేశ పరిస్థితులు చక్కబడలేదు. ఇంగ్లీషువారు తమ సైనిక దళముల జీతముల క్రిందను తమకు రావలసిన ఇతర బాకీ మొత్తములను రాబట్టుకొనుటకును నిజాముగారిపైన చర్య తీసుకొందురని అందరు అనుకొనసాగిరి. సంస్థానముయొక్క పరిస్థితులును మరింత దుర్భరము లయ్యెను. దూరముగా నున్న జిల్లాలలో ఆస్తికిగానీ, ప్రాణములకుగాని రక్షణ లేకుండెను. 1848 లో డాక్టరు బ్రాడ్లీగా రిట్లు వ్రాసిరి'

"పోలీసు సిబ్బందియు, దాని వ్యవహారములును ఎంతమాత్రమును బాగుగా లేవు. వారి కొక పద్ధతి లేదు. తమకు తోచినట్లు ప్రవర్తించుచుండిరి."

అవురంగాబాదు గజిటీరు పు. 783, థగ్గులు గ్రామములందు బాహాటముగా జీవించుచు బాటసారుల కంఠములు పిసికి చంపి విశేష ధనము నార్జించి సుఖజీవనము చేయుచుండిరి. కొన్ని గ్రామములవారు శాంతి స్థాపించుటకు వచ్చిన ఇంగ్లీషు సేనల కెదురు తిరిగి పోరాడుచుండిరి. స్థానిక ప్రభువులు కొందరు థగ్గులను పట్టుకొనకుండా తమ కాటంకము కలిగించిరని థగ్గుల నివారణకొరకు నియమింపబడిన ఆంగ్లేయోద్యోగి యైన కెప్టెన్ రేనాల్డ్సువారు వ్రాసినారు. (Administration of the East India Co., Kaye P. 373)

సంస్థానమునందు బందిపోటులును, దోపిళ్లును వృద్ధి యయ్యెను. రాజ్యములోని చిన్న చిన్న సంస్థానములవారు హైదరాబాదు ప్రభుత్వాధికారములను తృణీకరించి కప్పము కట్టుటకు నిరాకరించి బకాయిలు పెట్టసాగిరి.

ఇట్టి కల్లోలములందు మునిగియున్న హైదరాబాదు సంస్థానమును సంస్కరింపవలెనన్నచో దీని నింగ్లీషు ప్రభుత్వమువారు వశపరచుకొని వారి యుద్యోగులద్వారా పరిపాలించుట తప్ప గత్యంతరము లేదని రెసిడెంటు గారైన జనరల్ ఫ్రేజరుగారు వ్రాసిరి. సివిల్ పరిపాలనా శాఖలోను, సైనిక శాఖలోను సంస్కరణములు చేయుట అవసరమని స్పష్టీకరించినారు. అప్పటి గవర్నరు జనరలైన 'డల్‌హౌసీ' ప్రభువు 1848 లో యీ రాజ్యము విషయమున ఇంగ్లీషువారు జోక్యము కలిగించుకొనవలసి వచ్చునని గ్రహించెను. అయితే రాజ్యము నంతయు వశపరచుకొన నక్కరలేదనియు, బాకీ క్రింద కొన్ని జిల్లాలను స్వాధీనపరచుకొనిన చాలుననియు నిశ్చయించెను. ఈ సందర్భమున షోలాపూర్, రాయచూర్ జిల్లాలనుగాని, బీరారు పరగణాలనుగాని వశపరచుకొనుట యుక్తమని అప్పుడు హైదరాబాదు సంస్థానమున నుద్యోగము చేయుచుండిన మెడోస్ టెయిలర్ గారు సూచించిరి. డల్‌హౌసీ ప్రభువు బీరారును బ్రిటిషువారికి స్వాధీనపరుపవలసినదని నిజాముగారిని కోరిరి. అయితే, తన రాజ్యములో నే భాగమునుగాని ఇంగ్లీషువారి కిచ్చినచో తన మర్యాద పోవునని నిజాముగారు గోలపెట్టి, తన స్వంతసొమ్ములో నుండి ముప్ఫయి లక్షల రూపాయలను 1851 నవంబరు నెలలో ఇంగ్లీషువారి సేనల జీతముల బాకీక్రింద తాను చెల్లించెను. తరువాత నిజాముగారు తన జవాహరీని వెండి బంగారు వస్తువులను షాహుకారులవద్ద కుదువబెట్టి 80 లక్షల రూపాయలు తెచ్చి సేనలకు రెండు నెలల జీతముక్రింద చెల్లించిరి. హైదరాబాదు రాజ్యముయొక్క పరిపాలనకు కావలసిన సొమ్ము ఆ సంస్థాన ప్రభుత్వ ఖజానాలో లేదు. నిజాముగారి నేలమాళిగలందు కోట్లకొలది ధన మున్నదని ప్రతీతి. కాని, దాని సంగతి ఎవ్వరికి తెలియదు. సంస్థాన ప్రభుత్వమువారికి కావలసిన సొమ్మును సేకరించుటకు నిజాముగా రనేక మార్గములను నవలంబించిరి. అందులో నజరాణాల పద్ధతి యొకటి. ప్రతి తాలూకాలోను, ఏ యుద్యోగము కావలసినవారైనను దానికి ప్రతిఫలము క్రింద కొంత రొక్కమును చెల్లించవలెను. 1850 లో హైదరాబాదు, నిజాము రాజ్యముయొక్క రాబడి మొత్తము మూడుకోట్ల రూపాయలలో రెండుకోట్ల 31 లక్షల రూపాయలను సైన్యమే మ్రింగుచుండెను.

1853 లో నిజాముగారికి రెండుకోట్ల 70 లక్షల రూపాయలు ఋణముండెను. వెంటనే బాకీలను చెల్లించవలసినదనియు, ఇంగ్లీషు సేనల జీతములను సక్రమముగా చెల్లించుచుండవలసిన దనియు, లేనిచో ఇంగ్లీషు దొరతనమువారు మిమ్ములను తమ కాలిక్రింద మట్టిగాచేసి వూరుపేరు లేకుండా చేయగలరనియు గవరర్నర్ జనరల్ డల్‌హౌసీ గారు నిజాముగారికి కఠినముగా వ్రాసిరి. ఈ సంగతి పార్లమెంటు చర్చలందు వెల్లడింపబడెను. డల్‌హౌసీగారి రహస్య లేఖలలో కూడా యీసంగతి యుల్లేఖింపబడినది.

వెంటనే కొన్ని జిల్లాలను స్వాధీనపరచనిచో దండయాత్ర చేయుదునని ఆ ప్రాంతములనున్న సేనాధిపతి మేజర్ డేవిడ్సన్‌గారు నిజాముగారిని బెదిరించిరి. అంతట తన రాజ్యమే పోవునని భయపడి నిజాముగారు 1853లో బ్రిటిష్ ప్రభుత్వమువారు నిర్ణయించిన రాజీ షరతుల కంగీకరించిరి.

1853లో బ్రిటిష్‌వారు నిర్ణయించిన సంధిషరతుల ప్రకారము నిజాముగారు సాలుకు ఏబదిలక్షల రూపాయలు ఆదాయముగల నలదుర్గము, రాయచూరు, బీరారు జిల్లాలను ఇంగ్లీషువారికి స్వాధీనపరచెను. దీనికి అప్పుడు 'సెరిటెకీస్' అని పేరు వచ్చినది. ఆ జిల్లాలపై వచ్చు ఆదాయమును ఇంగ్లీషు సేనల జీతము క్రిందను ఇంగ్లీషువారికి సైన్యమునకు బాకీ [illegible]

క్రీ. శ. 1769–1793 సంవత్సరములో తెలంగాణమునందు ఘోరమైన కరవు వచ్చెను. హైదరాబాదు నగరములోనే [illegible] వేలమంది చచ్చిరి. ఇండ్లలో చచ్చిన వారి నెవరు లెక్కలేదు. రాయచూరు జిల్లాలో రెండువేలమంది పాలెవాండ్రలో ఆర్గురు మాత్రము కరవు అనంతరము జీవించి యున్నట్లు తెలిసినది. దేశమంతయు పుర్రెలతో నిండియుండినందువలన దీనికి పుర్రెల కరవని పేరువచ్చినది. 1804 లో మరల కరవు వచ్చెను. అదివరకు రూపాయకు ఆరుశేర్లు అమ్ముచుండిన రాగులు రెండున్నర శేర్లు అమ్ముచుండిరి. కొందరు మనుష్యులనే చంపి తినిరని "బిల్ గ్రామీ" గారు వ్రాసినారు. మరల 1831 లో వచ్చిన క్షామమున పిడికెడు గింజలకు పిల్లల నమ్ముకొనసాగిరి. జొన్నలు రూపాయకు 3, 4 శేర్లు అమ్మిరి. జనులు ఆకులు అలములు తిని జబ్బుపడి చావసాగిరి. 1854 లో వచ్చిన కరవులో వీధులు పీనుగులతో నిండెను.

ఈ కరవుల ఫలితముగా ప్రజలు అప్పుల పాలైరి. మార్వాడీలు రైతుల ధాన్యమును కొట్లలో పోసి ధరలు పెంచిరి. అరబ్బులు, రోహిలాలు హైదరాబాదులో రెండువందల ఏబది సంవత్సరముల నుండి కని విని ఎరుగని పద్ధతిని నూటికి నాలుగు వందలు వడ్డీని పుచ్చుకొనుచు బాకీలను తీర్చనివారిని పొడిచి చంపి వసూలు చేయుచుండిరి. అరబ్బులు 'రాజారాంబక్ష్' అను నిజాంగారి మంత్రిగారికి ఋణమిచ్చి అతడు బాకీ తీర్చకపోగా అతనిని బాధింపసాగిరి. అంతట అతడు నిజాముగారి దివాణములో దాగికొనెను. అరబ్బుల దౌర్జన్యము విపరీతముగ నుండెను. బాకీలు తీర్చని వారిని జమాదారుల యిండ్లలో పెట్టి అన్నము నీరు నివ్వక బాధించుచుండిరి. పటానులును అరబ్బులును జాగీరుదారుల కప్పులిచ్చి 80 లక్షల ఆదాయముగల జాగీరులను తమ వశములో నుంచుకొనిరి. హైదరాబాదులో న్యాయ స్థానములలో బాకీలకు డిక్రీలు పొంది అమలు చేయు ఆచారము లేనందున కోమట్లకు, వ్యాపారులకు బాకీలు వసూలు కానప్పుడు వారు 'రోహిలాల' ను అరబ్బులను పంపి వారి చేత దౌర్జన్యముగా బాకీలు వసూలు చేయుచుండిరి. వారు బలవంతముగా సామానులం లాగికొని వచ్చుటగాని, జంబియాలతో పొడిచి వసూలు చేయుటగాని చేయుచుండిరి. రోహిలాలు, అరబ్బులు బాకీలు వసూలు చేయుటకు ఋణగ్రస్తుల పైన రాతి బండలుంచి, వాతలుపెట్టి వసూలు చేయుదురు. ఋణగ్రస్తుడు పారిపోకుండ కాపలాయుంచి కాపలా వారి కూలిని కూడా వసూలు చేయుచుండిరి. జనులు తమ బాకీల కొరకు పిల్లలను కూడా అమ్ముకొనుచుండిరి.

తెలంగాణములో భూములను గుత్తకిచ్చుచుండిరి. గుత్తదారు రైతులవద్ద ధాన్యభాగమును తీసికొని సర్కారుకు రూపాయలు రొక్కముగా చెల్లించుచుండిరి. భూములకు నిర్ణీతమైన శిస్తులుగాని, పన్నులుగాని లేవు. దేశపాండ్యాలు, దేశముఖులు మొదలైనవార భూమి, పన్నులనేగాక మగ్గము పన్ను, కలాలీ పన్ను, తోళ్లపన్ను, పెండ్లి పన్ను, పీనుగుల పన్ను, తోకపన్ను మొదలైన చిల్లరమల్లర పన్ను లనేకములను వసూలు చేయుచుండిరి.

ప్రతి గ్రామములోను [illegible] వ్యాపారము [illegible] సరుకులపైన సుంకములను లాగుచుండిరి. అందువలన 1800 మొదలు 1855 వరకును హైదరాబాద రాష్ట్రమునందు వ్యాపారము క్షీణించెను. హైదరాబాదు ప్రభుత్వము ఆంగ్లేయ సైనిక వ్యయముకొరకును, పరిపాలనా నిర్వహణ కొరకును అప్పులు చేయుచునే యుండెను. దివాన్ పేష్కారు రాజా చందులాల్‌గారు దేశములోని అరబ్బులు, పఠానులు, గోసాయిలు, సైనిక నాయకులు, స్థానికులైన షాహుకారులు మొదలైనవా రందరి దగ్గరను హెచ్చు వడ్డీలకు రుణములు చేయుచు ప్రభుత్వము సాగించుచుండిరి. క్రమక్రమముగా హైదరాబాదు జిల్లాలపైనవచ్చు రివిన్యూఆదాయమంతయూ తాకట్టుపెట్టి ఋణములు తీసుకొనవలసి వచ్చెను. విజాతీయ సైనికుల మూక నాయకులు అప్పులిచ్చి తమ సైనికులకు ఉద్యోగములు సాధించుచుండిరి. ప్రజల వలన చాల కఠిన పద్ధతులతో పన్నులు వసూలు చేయసాగిరి. సర్కారుకు ముందుగా సొమ్ము చెల్లించి, నజరానా నిచ్చి వివిధ జిల్లాలలో నుద్యోగము చేయుటకు వెళ్ళినవా రందరు హైదరాబాదు నగరములో నుండి తమ గుర్రములపైన బోవునప్పుడు వెనుక నేమి జరుగుచున్నదో అని తమ ముఖములను గుర్రపు తోకల వైపునకే త్రిప్పి — కూర్చుండి పోవుచుండిరని ప్రజలు హాస్యమున కనుచుండిరి. జిల్లాలలో తాలూకా దారులు పోటీలుపడి ఒండొరులతో పోరాడుచు డిరి. ప్రజలను చిత్రహింసలను పెట్టి బాధించి సొమ్ము వసూలు చేయుచుండిరి. పొలములపైన పైరు కూడా బాకీలక్రింద జప్తు చేయబడి కోయుటకు వీలులేనందున పక్షులు తినివేయుట మూలముగాను, దొంగలు దోచుకొనుట మూలముగాను నశించుచుండెను. హైదరాబాదు పరిపాలన చాల అధ్వాన్నముగా నుండెను. న్యాయ పరిపాలన శాఖ, పోలీసు శాఖలందు నీతి లేకపోగా క్రమపద్ధతియైనను లేకుండెను. ప్రభుత్వమువారి సామాన్య దేశీయ సేనలు ఏబదివేలమంది యుండిరి. ఇందు పదునారువేలమంది అరబ్బులును, వారికి పుట్టిన సంకరజాతులవారును ఉండిరి. దేశములో అశాంతి ప్రబలెను. రాజబాటల పైన ఖజానాగాని, విలువగల వస్తువులుగాని పోవుచున్నట్లు పసికట్టినచో వానిని దోపిడి దొంగలు బాహాటముగా దోచుకొని పోవుచుండిరి. అరబ్బులు, రోహిలాలు, సిక్కులు, పఠానులు— మున్నగు విజాతీయుల ఆతతాయి మూకలు హద్దుపద్దు లేక నగరమునందు చెలరేగి ప్రజలను పలు విధములుగా బాధించుచుండిరి. దేశములో ఆలన పాలనలు లేవు. ఈ దేశమును తమ వశము చేసుకొన్నట్లే తప్ప ఇక్కడ శాంతి భద్రతలను క్రమ పరిపాలనమును స్థాపించుటకు వేరు మార్గము లేదని బ్రిటిషు ప్రభుత్వమునకు ~~కూడా హైదరాబాదు సంస్థానమువారు చాలా సొమ్ము~~ బాకీపడిరి. తూర్పు ఇండియా వర్తకసంఘమువారి బ్రిటిషు ప్రభుత్వమునకు కూడా హైదరాబాదు సంస్థానమువారు చాలా సొమ్ము బాకీపడిరి. సేనల జీతము బాపతు బకాయిలు పెరుగుచుండెను. సాధారణముగా నిజాముగారి ఇంగ్లీషు సేనలకు నాలుగు నెలల జీతము బాకీ యుండెను. అప్పుడప్పు డింకను హెచ్చు నెలల జీతములు బాకీ పడుచుండును. ఇదిగాక మహారాష్ట్ర యుద్ధములు జరిగిన పిమ్మట నిజాము గారి వలన

శ్రీ దిగవల్లి వెంకట శివరావు

సైన్య పెండులు, పించనులు— మొదలైన బాపతు సొమ్ము రావలసి యుండెను. ఈ పరిస్థితుల దుర్భరములై పోగా రాజా చందూలాల్ గారు తమ మంత్రి పదవికి 1843 లో రాజీనామా నిచ్చిరి.

చందులాల్‌గారి తరువాత నిజాముగార పదేండ్లవరకు తన బంధువులను చాలామంది ఒకరి తరువాత నొకరిని ప్రధానమంత్రులుగా నియమించిరి. కాని వారందరు అసమర్థులుగ నుండిరి. దేశ పరిస్థితులు చక్కబడలేదు. ఇంగ్లీషువారు తమ సైనిక దళముల జీతముల క్రిందను తమకు రావలసిన ఇతర బాకీల మొత్తములను రాబట్టుకొనుటకును నిజాము గారిపైన చర్య తీసుకొందురని అందరు నను కొనసాగిరి. సంస్థానముయొక్క పరిస్థితులును మరింత దుర్భరము లయ్యెను. దూరముగ నున్న జిల్లాలలో ఆస్తికిగానీ, ప్రాణములకుగాని రక్షణ లేకుండెను. 1848 లో డాక్టరు బ్రాడ్లీగా రిట్లు వ్రాసిరి'

"పోలీసు సిబ్బందియు, దాని వ్యవహారములును ఎంతమాత్రమును బాగుగా లేవు. వారి కొక పద్ధతి లేదు. తమకు తోచినట్లు ప్రవర్తించుచుండిరి."

అవురంగాబాదు గజిటీరు పు. 783, థగ్గులు గ్రామములందు బాహాటముగా జీవించుచు బాటసారుల కంఠములు పిసికి చంపి విశేష ధనము నార్జించి సుఖజీవనము చేయుచుండిరి. కొన్ని గ్రామములవారు శాంతి స్థాపించుటకు వచ్చిన ఇంగ్లీషు సేనల కెదురు తిరిగి పోరాడుచుండిరి. స్థానిక ప్రభువులు కొందరు థగ్గులను పట్టుకొనకుండా తమ కాటంకము కలిగించిరని థగ్గుల నివారణకొరకు నియమింపబడిన ఆంగ్లేయోద్యోగి యైన కెప్టెన్ రేనాల్డ్సువారు వ్రాసినారు. (Administration of the East India Co., Kaye P. 373)

సంస్థానమునందు బందిపోటులును, దోపిళ్లును వృద్ధి యయ్యెను. రాజ్యములోని చిన్న చిన్న సంస్థానములవారు హైదరాబాదు ప్రభుత్వాధికారములను తృణీకరించి కప్పము కట్టుటకు నిరాకరించి బకాయిలు పెట్ట సాగిరి.

ఇట్టి కల్లోలములందు మునిగియున్న హైదరాబాదు సంస్థానమును సంస్కరింపవలెనన్నచో దీని నింగ్లీషు ప్రభుత్వమువారు వశపరచుకొని వారి యుద్యోగులద్వారా పరిపాలించుట తప్ప గత్యంతరము లేదని రెసిడెంటు గారైన జనరల్ ఫ్రేజరుగారు వ్రాసిరి. సివిల్ పరిపాలనా శాఖలోను, సైనిక శాఖలోను సంస్కరణములు చేయుట అవసరమని స్పష్టీకరించి

యుక్తమైన ఖ్యాతి హైదరాబాదు సంస్థానము ప్రత్యేకము చేయుచుండిన మెట్‌కాఫ్ సెయిలర్‌గారు సూచించిరి. డల్‌హౌసీ ప్రభువు బీరారును బ్రిటిషువారికి స్వాధీన పరుపవలసినదని నిజాముగారిని కోరిరి. అయితే, తన రాజ్యములో నే భాగమువుగాని ఇంగ్లీషువారి కిచ్చినచో తన మర్యాద పోవునని నిజాముగారు గోలపెట్టి, తన స్వంతసొమ్ములో నుండి ముప్ఫయి లక్షల రూపాయలను 1851 నవంబరు నెలలో ఇంగ్లీషువారి సేనల జీతముల బాకీక్రింద తాను చెల్లించెను. తరువాత నిజాముగారు తన జవాహరీని వెండి బంగారు వస్తువులను షాహుకారులవద్ద కుదువబెట్టి 80 లక్షల రూపాయలు తెచ్చి సేనలకు రెండు నెలల జీతముక్రింద చెల్లించిరి. హైదరాబాదు రాజ్యముయొక్క పరిపాలనకు కావలసిన సొమ్ము ఆ సంస్థాన ప్రభుత్వ ఖజానాలో లేదు. నిజాముగారి నేలమాళిగలందు కోట్లకొలది ధన మున్నదని ప్రతీతి. కాని, దాని సంగతి ఎవ్వరికి తెలియదు. సంస్థాన ప్రభుత్వమువారికి కావలసిన సొమ్మును సేకరించుటకు నిజాముగా రనేక మార్గములను నవలంబించిరి. అందులో నజరాణాల పద్ధతి యొకటి. ప్రతి తాలూకాలోను, ఏ యుద్యోగము కావలసినవారైనను దానికి ప్రతిఫలము క్రింద కొంత రొక్కమును చెల్లించవలెను. 1850 లో హైదరాబాదు, నిజాము రాజ్యముయొక్క రాబడి మొత్తము మూడుకోట్ల రూపాయలలో రెండుకోట్ల 31 లక్షల రూపాయలను సైన్యమే మ్రింగుచుండెను.

1853 లో నిజాముగారికి రెండుకోట్ల 70 లక్షం రూపాయలు ఋణముండెను. వెంటనే బాకీలను చెల్లించవలసినదనియు, ఇంగ్లీషు సేనల జీతములను సక్రమముగా చెల్లించుచుండవలసిన దనియు, లేనిచో ఇంగ్లీషు దొరతనమువారు మిమ్ములను తమ కాలిక్రింద మట్టిగాచేసి వూరుపేరు లేకుండా చేయగలరనియు గవర్నర్ జనరల్ డల్‌హౌసీ గారు నిజాముగారికి కఠినముగా వ్రాసిరి. ఈ సంగతి పార్లమెంటు చర్చలందు వెల్లడింపబడెను. డల్‌హౌసీగారి రహస్య లేఖలలో కూడా యీసంగతి యుల్లేఖింపబడినది.

వెంటనే కొన్ని జిల్లాలను స్వాధీనపరచనిచో దండయాత్ర చేయుదునని ఆ ప్రాంతములనున్న సేనాధిపతి మేజర్ డేవిడ్సన గారు నిజాముగారిని బెదిరించిరి. అంతట తన రాజ్యమే పోవునని భయపడి నిజాముగారు 1853లో బ్రిటిష్ ప్రభుత్వమువారు నిర్ణయించిన రాజీ షరతుల కంగీకరించిరి.

1853లో బ్రిటిష్‌వారు నిర్ణయించిన సంధిషరతుల ప్రకారము నిజాముగారు సాలుకు ఏబదిలక్షల రూపాయలు ఆదాయమురాగల నలదుర్గము, రాయచూరు, బీరారు జిల్లాలను ఇంగ్లీషువారికి స్వాధీనపరచెను. దీనికి అసైన్డు టెరిటెరీస్ అని పేరు వచ్చినది. ఆ జిల్లాలపై వచ్చు ఆదాయమును ఇంగ్లీషు సేనల జీతము క్రిందను ఇంగ్లీషువారికి పైనచెప్పబడిన బాకీపైన చెల్లించవలసిన వడ్డీక్రిందను వినియోగించుచుండుటకు నిజాముగా రంగీకరించిరి.

22 12 1968

నిజాంరాజ్యంలో వాణిజ్య పరిశ్రమలు, రాకపోకలు, రవాణాలు

ఇంగ్లీషువారీ దేశములో వర్తకము చేయుటకు వచ్చినప్పటికి దేశమున రవసెల్లాలు జిలుగు వలువలు తయారగుచుండెను. ఈ దేశపు పారిశ్రామికులు తయారుచేయు వస్తువులు చాలా అందముగానుండి మన్నికగలవై పాశ్చాత్యదేశము లందు చాలా విలువల కమ్ముడు పోవుచుండెను. అందువలన పాశ్చాత్య వర్తకులు బంగారము నిచ్చి మనవస్తువులు వస్త్రములు కొని ఎగుమతి వ్యాపారము చేయుచుండిరి. మనదేశము లోని రాజులను నవాబులను నాశ్రయించి, తామొక్కరు మాత్రమే వ్యాపారము చేసికొను హక్కును పొంది తమకు చౌకగా వస్తువుల నిచ్చునట్లు దేశీయ పారిశ్రామికులను నిర్బంధించుచు పీడింపసాగిరి.

ఈ దేశములోని సైనికులకు క్రమ శిక్షణము లేనందున 1757 లో జరిగిన ప్లాసీ యుద్ధములోను ఇతరయుద్ధములలోను క్రమ శిక్షణముగల ఇంగ్లీషు సైనికులు సులభముగా మన సేనల నోడింపగలిగిరి. అదిగాక మన రాజులు నవాబులు ఒండొరులతో పోరాడు కొనుచున్నందున ఇంగ్లీషువారు మన సైనికులనే తర్ఫీదుచేసి రాజులను నవాబులను ఒకరిపై నొకరిని ప్రేరేపించి సులభముగ రాజ్యాక్రమణ తమ వ్యాపారము మరింతలాభకరముగా చేసికొను మార్గములవలంబించిరి.

వర్తకలాభములతో పాటు ఉద్యోగుల జీతములవలనను లంచములద్వారా దోపిడి చేయుట వలనను కోట్లకొలది సొమ్ము ఇంగ్లాండుకు తరలింపసాగిరి. వారి అదృష్ట వశముచేత ఆ సమయమునసే ఆవిరి యంత్రములు ఇంగ్లాండులో వెలసి అనేక పరిశ్రమలకు ఉపయోగపడినవి. అంతట హిందూదేశపు చేతి పని వాండ్రకు పోటీగా ఇంగ్లీషు యంత్రములపైన తయారైన వస్తువులను ఇంగ్లీషువారీ దేశమునకు తెచ్చి విక్రయించు పోటీవ్యాపారమును ప్రారంభించిరి. తమ రాజ్యాధికారము లను వలుకుబడిని ఈదేశపరిశ్రమలను నాశనము చేసి తమ పరిశ్రమలను వ్యాపారమును అభివృద్ధిచేసుకొనుటకేఉపయోగింపసాగిరి. ఇట్లొక్క సారుగా ఆర్థిక వ్యవస్థ తారుమారైనది. ఉదాహరణమునకు 1816 నాటికి కూడా భారతదేశములో తయారైన వస్త్రములు దేశములోని ప్రజలందరికి సరిపోవుట అటు లుండగా ఆసాలున మిగిలిన సరుకులో 16594 – 38 సవరనుల విలువగల వస్త్రములు ఎగుమతియైనట్లు ఇంగ్లీషువారి లెక్కలవలన తెలియుచున్నది. 1825 నాటికి డాకా మజిలీనుల ఎగుమతి వ్యాపారము పూర్తిగా ఆగిపోయినది. మధ్య భారతములో పొలిటికల్ ఏజంటుగా నుండిన కెప్టెన్ విల్కిన్‌సన్ గారు హైదరాబాదు రెసిడెంటుగానుండిన ప్రేజరుగారికి — 1838 లో వ్రాయుచు నేతగాండ్రు బిచ్చగాండ్ర స్థితికి దిగిపోయినారు. మనము యంత్రములపైన నేసిన నూలుబట్టలను ఈదేశము లోనికి తెచ్చి ముంచెత్తివేసినందువలన ఈ నేతగాండ్రు నోటి అన్నమును మనము పడగొట్టినాము' అని ఆపరిస్థితి స్పష్టముగా వివరించినాడు.

(Hyderabad Residency Records Vol. (394 పుట 73)

ఈ అన్యాయపు పరిస్థితి [illegible]

ప్రసిద్ధికెక్కినవి. వానిని1851లో లండనులో జరిగినప్రదర్శనమునకు పంపిరనిన చో ఆ నాటికి కూడా అవివెంతబాగుండెనో,ఎంతప్రసిద్ధిచెందెనో తెలియగలదు. నూలును పట్టును కలిపినేసిన 'మష్రూ' అను నొకతరహా బట్టను హైదరాబాదులోను గద్వాల సంస్థానములోను నేయుచుండిరి. 'టస్సరు' పట్టు బట్టలను వరంగల్లు, నారాయణపేట, మట్వాడ, హసన్‌పర్తి, కరీంనగర్‌జిల్లాలలోని మాధవపురంలలో నేయుచుండిరి. ఇండోరు నిజామాబాద్ మెదక్ హైదరాబాద్‌లోను మహబూబ్ నగర్‌కు పదిమైళ్ళ దూరములోనున్న కోయిలకొండలోను కాగితములను తయారుచేయుచుండిరి. వరంగల్లు, కూసనముద్రము, తిండుర్తి, కోనరపల్లి, నిర్మల, జగత్యాల, అనంతగిరి, లింగంపల్లి, నిజామాబాదు మొదలగు స్థలములలో ఇనుము కరగించి ఇనుప సామానులు తయారు చేయుచుండిరి. ఇల్లిందల,ఇబ్రహింపట్నం,కోనాపురము, చింతలపేట మొదలగు ప్రాంతములలో కూడా ఉక్కు పరిశ్రమ యుండెను. హైదరాబాదు, గద్వాల, వనపర్తి, కొల్లాపురములలో 1890 వరకును కూడా కత్తులను తయారు చేయుచుండిరి. గద్వాలలోను వనపర్తిలోను మంచి తుపాకులను తయారుచేసి 20—00లు మొదలు 60—00 వరకు ఖరీదుకు అమ్ముచుండిరి.

(చూడుడు చిల్ గావి, సురవరము ప్రతాపరెడ్డి గారి ఆంధ్రుల సాంఘిక చరిత్ర పుటలు 443, 444)

ఆ రోజులలో సామాన్యపు చీర ఖరీదు రెండు రూపాయలుండెను. మష్రూదుస్తులకు పనికివచ్చు 6—½ జగజములతాను 13 రూపాయలుమొదలు 45 రూపాయలువరకునుండెను.

'కలబట్టు' వేసి నేసిన 15 గజముల తలపాగా ఖరీదు 5—00 రూపాయలు ఉండగా 3 గజముల 'కిన్‌కాబు' నూరు రూపాయలకు తక్కువకు దొరకకుండెను. ఇంగ్లీషు వర్తకులీ అపూర్వపు సరుకులను ఎగుమతి చేసి నాటికి నూరురెట్లు లాభముతో ఐరోపాలో అమ్మకొను చుండిరి. ఈ దేశీయ పరిశ్రమలన్నియు పైన చెప్పిన సందర్భములలో పూర్తిగా క్షీణించి నాశనములయ్యెను. ఇంగ్లీషువారికి చేతగాని కొన్ని అపురూప చేతిపని పరిశ్రమలు మాత్రము నిలిచినవి. ఉదాహరణమునకు ఉత్తర హిందూస్థానములో వలెనే తెలంగాణములో కూడా "బిద్రీ" అను వెండిపూత నగిషీవస్తువులు చేయుదురు. రాగి, తగరము, తుత్తునాగము, సీసము — కలిసిన పంచలోహములతో తమల పాకుల పళ్లెములు, పాత్రలు, పీకదానులు, మొదలైన అనేక విధములైన సామానులు తయారుచేసి దానిమీద చిత్ర చిత్రములైన నగిషీలు చెక్కుదురు. వెండిపూత పూయుదురు. ఇది అతి సున్నితమైన పని. పనివాడు తన కళా కౌశలము ప్రదర్శించి ఎంతో నెమ్మదిగా నెన్నో దినములు కష్టపడి ఒక టొక్కటిగా తయారుచేయవలసినదే గాని ఇది యంత్రములపైన వందలకొలదిగా తయారుచేసి ముంచెత్తుటకు వీలైన పరిశ్రమ కాదు. అందువలన నీ పరిశ్రమ తెలంగాణములో నేటికివి నిలిచియున్నది.

రాకపోకలు - రవాణాలు

[illegible]

నగరమునకు40రోజులు ప్రయాణమనియు, దానికి 40 లేక 45 రూపాయలు ఖర్చు అగుననియు, సూరతునుండి గోలకొండకు కూడా అంతేదూరమనియు, ప్రయాణమున కంతే ఖర్చు అగుననియు వ్రాసినాడు. ఇంతేకాక సూరతునుండి ఆగ్రా కొక మార్గమున 339 క్రోసుల దూరమనియు, ఇంకొక మార్గమున 415 క్రోసుల దూరమనియు అతడు చెప్పియున్నాడు.

టెవర్నియరు సూరతునుండి బైరా పింపల్నారు, దౌలతాబాదు, ఔరంగాబాదు (అప్పటిమార్గమున గోలకొండ సుల్తానుగారి రాజధానియైన గోలకొండ — హైదరాబాదుకు 324 క్రోసుల దూరమని వివరించి పింపల్నారునుండి గోలకొండకు మరియొక మార్గమున్నదని కూడా చెప్పినాడు. ఆగ్రానుండి దౌలతాబాదుకును, అక్కడనుండి గోలకొండకు మార్గమున్నదనియు చెప్పినాడు. అతడు గోలకొండనుండి మచిలీబందరుకు ప్రయాణముచేసి యుండెను. గోలకొండనుండి కొల్లేరు వజ్రపుగని దగ్గరకు నూరు క్రోసుల దూరమనియు, గోలకొండనుండి మచిలీబందరుకు పోవు మార్గమధ్యమున ఎత్తయిన కొండలున్నందువలన బండ్లలో ప్రయాణము చేయుటకు వీలులేదనియు వ్రాసెను. సూరతునుండి గోవా పట్టణమునకు 61 క్రోసుల దూరమనియు, అక్కడనుండి బిజాపురమునకు 85 క్రోసులను 9 దినములలో ప్రయాణము చేయవచ్చుననియు, బిజాపురమునుండి గోలకొండకు 100 క్రోసులున్నదనియు, అదికూడా 9 దినముల ప్రయాణమనియు వ్రాసియున్నాడు.

టెవర్నియరు మచిలీబందరు నుండి కందుకూరు, గూడూరు పులికాట్ (ప్రళయకావేరి) మద్రాసుమార్గమున గండికోటకును, అక్కడనుండి తిరుపతి మార్గమున గోలకొండకును పోవుబాటను వర్ణించినాడు. ఇట్లా కాలమున ఆంధ్రదేశమునందు పలుప్రక్కలకు రాకపోక మార్గము లుండెను. అయితే అవి నేటికాలమువలె కంకరవేసిన మంచి బాటలు కావు. సంపన్నులు పల్లకీలలో ప్రయాణము చేయుచుండిరి. కొన్నిచోట్ల ఎడ్లబండ్లు నడుచునుగాని చాలచోట్ల నవి నడువవు. సరకులను పలకొంది ఎడ్లపైనగాని కంచరగాడిదలపైనగా రెండు ప్రక్కలను వ్రేలాడునట్లు వీపులపై వేయబడిన సంచుల జతల యందా సరుకులను వేసి తీసికొనిపోవుచుండిరి. ఈ సంచుల జతలకు ఆసిమి సంచులనియు కంట్లములనియు పేరు. ఇట్లు వందలకొలది వేలకొలది జంతువులపైన నీ సరుకులను రవాణా చేయు బిడారులు నడుపువారి దొక పెద్ద లాభకరమైన వ్యాపారముగను వృత్తిగ నుండెను. అందులో లంబాడీలు సుగాలీలు బింజారీలు—మొదలైన వర్గములవారు ఉండిరి. వీరిలో ధనవంతులు, బలవంతులు నుండిరనిఒక్కొక్కప్పు డొక బిడారునకింకొక బిడారు ఎదురైనచో ఒకరికొకరు దారి విడ్వక తగవులు పెట్టుకొని పోరాడుచుండురనియు ఈ తగవులను తీర్చుట కాదేశము నేలు రాజకే [illegible]

టెవర్నియరుగారు వ్రాసినారు. [illegible]

[illegible] వచ్చినవి పాశ్చాత్యదేశము లను వారి విజయ కున్నారు పోవుచుండెను. అందువలన పాశ్చాత్య వర్తకులు బంగారము ఇచ్చి మనవస్తువులు వస్త్రములు కొని ఎగు మతి వ్యాపారము చేయుచుండిరి. మనదేశము లోని రాజులను నవాబులను వాశ్రయించి, తామెక్కువ మాత్రమే వ్యాపారము చేసికొను హక్కును పొంది తమకు చౌకగా వస్తువులు విక్రయించునట్లు దేశీయ పారిశ్రామికులను నిర్బం ధించుచు పీడింపసాగిరి.

ఈ దేశములోని సైనికులకు క్రమ శిక్ష ణము లేనందున 1757 లో జరిగిన ప్లాసీ యుద్ధములోను ఇతరయుద్ధములలోను క్రమ శిక్షణముగల ఇంగ్లీషు సైనికులు సులభ ముగా మన సేనల నోడించగలిగిరి. అదిగాక మన రాజులు నవాబులు ఒండొరులతో పోరాడు కొనుచున్నందున ఇంగ్లీషువారు మన సైనికులనే తర్ఫీదుచేసి రాజులను నవాబులను ఒకరిపై నొకరిని ప్రేరేపించి సులభముగ రాజ్యాక్రమణ తమ వ్యాపారము మరింతలాభకరముగా చేసికొను మార్గములవలంబించిరి.

